విలేజ్ మ్యాపులు చేయించారు..
సర్వే మాత్రం వద్దంటున్నరు

మాకు డిగ్రీ లేదని కించపరుస్తున్నరు.. అంగన్‌వాడీల ఆవేదన

ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

దంతాలపల్లి, నవంబర్ 6 : 'రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వేలో మాకు డీగ్రీలు లేవు కించపరుస్తున్నరు' అని పలువురు అంగన్‌వాడీ టీచర్లు ఆవేదనచెందారు. తమతో విలేజ్ మ్యాప్‌లు చేయించి, కలెక్టరేట్‌లో ట్రైనింగ్ ఇచ్చారని, ఇప్పుడేమో మాకు డిగ్రీలు లేవని కించపరుస్తున్నారని తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వివేక్‌కు తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ప్రాజెక్టు అధ్యక్షురాలు కొంపెల్లి మంజుల మాట్లాడుతూ గ్రామంలో జరిగే ప్రతీ కార్యక్రమం, సర్వేలను తమతో ఉచితంగా చేయించి, డబ్బులు ఇచ్చే కార్యక్రమాలు వస్తే తమకు అర్హత లేదని చెప్పడం సరికాదన్నారు. తమ శ్రమను దోపిడీ చేస్తున్న అధికారులు తమ డ్యూటీని మేము చేసుకోనివ్వాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో జరిగే ఎలాంటి కార్యక్రమాల్లోనూ అంగన్‌వాడీ టీచర్లను భాగస్వాములను చేయొద్దన్నారు. తమకు డిగ్రీలు కూడా ఉన్నాయని గుర్తుచేశారు. రమ, మంగమ్మ, విజయలక్ష్మి, విజయబాయ్, స్వరూప పాల్గొన్నారు.

డోర్నకల్ : మన్నెగూడెంలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఎంపీవో మీర్జా మున్వర్‌బేగ్

కేసముద్రం : సర్వేలో తలుపునకు స్టిక్కర్ అతికిస్తున్న ఎన్యూమరేటర్

ఇంటింటి సర్వే ప్రారంభం

- ఇళ్ల వివరాల సేకరణ షురూ
- 9వ తేదీ నుంచి ప్రశ్నావళి సమాచార సేకరణ

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే జిల్లా వ్యాప్తంగా బుధవారం ప్రారంభమైంది. ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన బ్లాకుల్లో తిరుగుతూ ఇళ్ల వివరాలను సేకరిస్తున్నారు. సర్వేను ఎంపీడీలు, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 8 వరకు ఇంటింటికీ తిరిగి ప్రాథమికంగా కుటుంబ యజమాని పేరు, ఇంటి నంబర్ తదితర వివరాలను సేకరించి, ఇంటి యజమాని ఇంటి తలుపులపై స్టిక్కరింగ్ చేయనున్నారు. 9వ తేదీ నుంచి ఇంటింటికీ తిరిగి ఇంటి యజమాని నుంచి ఫార్మాట్‌లో పొందుపరిచిన ప్రశ్నావళి మేరకు సమాచారం సేకరించనున్నారు.

– నమస్తే, నెట్‌వర్క్

సర్వేలో నిర్లక్ష్యం వహించొద్దు

కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 6 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విధుల్లో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని పర్వతగిరి గ్రామ పంచాయతీ, పట్టణంలోని 24వ వార్డులో సర్వేను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మూడు రోజులు పాటు ఇంటి నంబర్లు, గ్రామం, వార్డ్, కుటుంబాల సంఖ్యను ఇంటింటికీ స్టిక్కరింగ్ చేసి ప్రాథమిక సమాచారం సేకరించాలన్నారు. అనంతరం 9వ తేదీ నుంచి సమగ్రంగా సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. దీని కోసం జిల్లాలో 1,884 మంది ఎన్యూమరేటర్లు, 186 మంది సూపర్‌వైజర్లు నియమించినట్లు పేర్కొన్నారు. ఎన్యూమరేటర్లు ప్రజలకు వెళ్లి ప్రభుత్వ సూచనల ప్రకారం సరైన సమాచారాన్ని సేకరించాలన్నారు. సర్వే రోజువారీ నివేదికను సూపర్‌వైజర్లు వెంటనే పంపాలన్నారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, ఎంపీడీవో రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

ఓటరు ప్రచార అవార్డులకు నామిషన్ల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 6 : ఓటు హక్కు వినియోగంపై 2024 సంవత్సరంలో అవగాహన పెంచేందుకు కృషి చేసిన ఉత్తమ ప్రచార అవార్డులకు నామిషన్లు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డులు ప్రింట్‌మీడియా, టెలివిజన్, రేడియో, సోషల్ మీడియా విభాగాల్లో ఇవ్వనున్నట్లు వివరించారు. ఓటరు హక్కులపై ఎలక్షన్ టెక్నాలజీ అంశాలను ప్రచారం చేయటం వంటి వాటికి ప్రాధాన్యమిచ్చిన సంస్థలను గుర్తించటం అవార్డుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. డిసెంబర్ 10లోగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, నిర్వచన్ సదన్, అశోక్‌రోడ్, న్యూఢిల్లీకి వెబ్‌సైట్ ద్వారా పంపాలని కలెక్టర్ తెలిపారు.

నీటి సంపులో పడి వృద్ధురాలి మృతి

డోర్నకల్, నవంబర్ 6: నీటి సంపులో పడి వృద్ధురాలు బుధవారం మృతిచెందింది. ఏఎస్సై మజీద్ తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని బంజర గ్రామానికి చెందిన వలిశెట్టి వీరమ్మ(85) ఇంటికి ఎదురుగా చెల్లె సుంకరి నాగమ్మ ఇల్లు ఉంది. నాగమ్మ కూలీ పనికి వెళ్తూ అక్కను తన ఇంటి వద్ద ఉండాలని చెప్పింది. వీరమ్మ చెల్లె ఇంటికి వెళ్లి ప్రమాదవశాత్తు మిషన్ భగీరథ నీటి సంపులో పడి మృతిచెందింది. మృతురాలి కుమార్తె సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 6 : విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ అన్నారు. బుధవారం పట్టణంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ ఎంలు, ఉపాధ్యాయులకు స్మైల్ ఫౌండేషన్‌తో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 6, 7, 8 తరగతుల విద్యార్థులకు సైన్స్ ప్రోగ్రాంపై ఇచ్చే శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఏఎంవో ఆజాద్, స్మైల్ ఫౌండేషన్ మేనేజర్ కిషోర్ పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాల్వ సమస్యను పరిష్కరిస్తాం

నెల్లికుదురు, నవంబర్ 6: రాజులకొత్తపల్లి ఎస్సారెస్పీ కాల్వ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని ఇరిగేషన్ డీఈ రాందాస్ అన్నారు. మండలంలోని రాజులకొత్తపల్లి పెద్ద చెరువుకు ఎస్సారెస్పీ జలాలు ఏళ్లుగా రావడంలేదని రైతులు ఫిర్యాదు చేయగా బుధవారం ఇరిగేషన్ అధికారులు కాల్వను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామానికి చెందిన కొందరు రైతులు ఎస్సారెస్పీ కాల్వకు ఇరువైపులా భూమిని అక్రమంగా సాగుచేస్తున్నారని ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. సమస్యను పరిష్కరించి ఎస్సారెస్పీ జలాలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఇరిగేషన్ ఏఈ వినయ్‌కుమార్, గ్రామస్తులు అశోక్, భూపాల్, వినేశ్, సంతోశ్, శ్రీను పాల్గొన్నారు.

ఫోర్త్ మెయిన్ రోడ్డుకు దారి ప్రారంభం

డోర్నకల్, నవంబర్ 6: పట్టణంలో ఫోర్త్ మెయిన్ రోడ్డుకు దారిని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న బుధవారం ప్రారంభించారు. రైల్వే అధికారులు గతంలో డ్రెయినేజీ కాల్వ నిర్మించగా, ఫోర్త్ మెయిన్ రోడ్డుకు దారి లేకుండా పోయింది. దీంతో ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు, స్థానికులు రైల్వే ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య వివరించారు. రైల్వే అధికారుల అనుమతి మేరకు ఫోర్త్ మెయిన్ రోడ్డుకు దారిని ఏర్పాటు చేసి ప్రారంభించారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

కురవి, నవంబర్ 6: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం అన్నారు. బుధవారం మండలంలోని కాంపల్లి పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కులగణన కోసం ఒక్కపూట బడులు నిర్వహించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని, వాటి ఉనికి లేకుండా చేసేందుకు సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు అక్కినపల్లి బాబురావు, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, సునీల్‌కుమార్, బాలచంద్రశేఖర్, కృష్ణయ్య పాల్గొన్నారు.

జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగొద్దు

కురవి, నవంబర్ 6: మండలంలోని కందికొండ కందగిరి లక్ష్మీనరసింహ స్వామి జాతర ఈ నెల 15వ తేదీన జరగనున్నందున ఏర్పాట్లను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గుట్టకు వెళ్లే దారిలో దుమ్ము లేవకుండా రోడ్డుపై ట్యాంకర్లతో నీటిని చల్లాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండ చూడాలని అధికారులకు సూచించారు. రెండు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏఎంసీ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, పీఆర్ఏఈ శ్రీనివాస్, కార్యదర్శి నరేశ్ గౌడ్, మలిశెట్టి వేణు, శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

కురవి, నవంబర్ 6: సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామానికి చెందిన బచ్చలకూర వెంకన్న తండ్రి నరసయ్య కొద్ది రోజులుగా గుండె సంబంధ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కురవి ఇన్‌స్టాగ్రామ్ రఘు బాధిత కుటుంబానికి హైదరాబాద్‌లో దాత హిమబిందురెడ్డి సహకారంతో నిత్యావసర సరుకులు అందజేశారు. సంతోశ్, కార్తీక్, యాకయ్య పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

మరిపెడ, నవంబర్ 6: పరిసరాల పరిశుభ్రత పాటించి, సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందాలని పీహెచ్‌సీ వైద్యాధికారి రవికుమార్ తెలిపారు. మండలంలోని స్టేజీతండాలో జనవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 150 మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రవికుమార్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వడం వల్ల ఈగలు, దోమలు వ్యాప్తి చెందుతాయని, పగలు కుట్టే దోమలతో డెంగ్యూ జ్వరం వస్తుందని తెలిపారు. బీపీ, షుగర్ ఉన్న వారు పీహెచ్‌సీలో వైద్యపరీక్షలు చేయించుకుని, ఉచితంగా మందులు పొందాలని సూచించారు. జన వికాస కోఆర్డినేటర్స్ ఏ ఉపేంద్ర, డీఉపేంద్ర, ఏఎన్‌ఎంలు కీర్తి, అశ్విని, ఆశా కార్యకర్త నసీమా ఉన్నారు.

అమరుల త్యాగాలు మరవలేనివి

దంతాలపల్లి/గంగారం, నవంబర్ 6: మండలంలోని పడమటి గూడెం స్టేజీ సమీపంలోని జక్కుల ఐలయ్య స్తూపం వద్ద న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు బుధవారం నివాళులు అర్పించారు. తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న, చిర్ర యాకయ్య, బోబ్బిలి నాగరాజు, యాక సాయిలు, లింగయ్య, సతీష్, యాకన్న, మధు పాల్గొన్నారు. గంగారం మండలం కోమట్లగూడెం, గంగారం గ్రామాల్లోని అమరవీరుల స్థూపం వద్ద న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాలర్పించారు. పార్టీ జిల్లా నాయకుడు భూర్క వెంకటయ్య, ఈక రామస్వామి, ఈసం కాంతారావు, పెద్ద సమ్మయ్య, జనగం వెంకన్న, మేడ సమ్మక్క, గుండగాని జనర్ధన్, శ్యాంసుందర్, వజ్జ సమ్మక్క పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న జీపీ కార్మికులు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 6 : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. బుధవారం జీపీ కార్మికులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జీపీ కార్మికులతో ఏళ్లుగా తక్కువ వేతనాలకు వెట్టిచాకిరి చేయించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా జీపీ కార్మికులను పట్టించుకోవటం లేదన్నారు. జీపీ కార్మికులకు వేతనాలు కనీసం రూ.25వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని కోరారు. మొయినుద్దీన్, అప్పిరెడ్డి, రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, సుధాకర్, వెంకటేశ్వర్లు, సైదులు, మంగీలాల్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మర్రిచెట్టుకు పూజలు చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

బయ్యారం/పెద్దవంగర, నవంబర్ 6 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంఈఓ దేవేంద్రచారి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ (బాలుర) పాఠశాలలో సీజీఆర్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు మొక్కల ప్రాముఖ్యత, ప్లాస్టిక్ నివారణ గురించి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ప్లాస్టిక్ నివారణ కోసం కృషి చేయాలన్నారు. నేటి నుంచి పాఠశాలలో ప్లాస్టిక్ నివారణ చేపడుతున్నట్లు తెలిపారు. పాఠశాలలోని 80 ఏళ్ల నాటి మర్రి చెట్టుకు పూజలు చేశారు. ఉపాధ్యాయులు రవీందర్ నాయక్, అనుదీప్, రామేశ్వరరావు, లక్ష్మీనారాయణ, సుధాకర్, దస్తగిరి, శ్రీనివాస్, ధనుంజయ, లక్ష్మయ్య, శేషు, అరుణ కుమారి విజయ, నజీమా పాల్గొన్నారు. పెద్దవంగర మండలం చిట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం సీజీఆర్ సత్యం సంస్థ యంగ్ లీడర్ ప్రోగ్రాం నిర్వహించారు. హెచ్ఎం విజయ్‌కుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని, మొక్కలను ప్రతి ఒక్కరూ సంరక్షించాలని పిలుపునిచ్చారు. పాఠశాలలోని మర్రిచెట్టును మదర్ ట్రీగా ప్రకటించి పర్యావరణ ప్రతిజ్ఞను చేశారు. సీజీఆర్ బృందం నగేష్, శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మర్యాదగా ఉండాలి

- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్
- నూతన అద్దె భవనంలో పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం

పోలీస్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

పెద్దవంగర, నవంబర్ 6: పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మెలగాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. పెద్దవంగర మండలం ఏర్పడినప్పటి నుంచి పోలీస్ స్టేషన్ ఓ అద్దె భవనంలో కొనసాగుతుండగా, కొన్ని పరిస్థితుల వల్ల మరో అద్దె భవనంలోకి మార్చగా బుధవారం ఎస్పీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలింగ్ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, ఎప్పటికప్పుడు అక్రమాలపై నిఘా వేస్తూ నేరాలను కట్టడి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ సమస్యలను పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పెద్దవంగర లయన్స్ క్లబ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే రోడ్డు ప్రమాదాల నివారణ పోస్టర్లను ఆవిష్కరించారు. వాహనదారులు తప్పక రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. డీఎస్పీ కృష్ణ కిషోర్, సీఐ జగదీష్, పెద్దవంగర, తొర్రూరు, దంతాపల్లి, నర్సింహులపేట ఎస్సైలు క్రాంతి కిరణ్, ఉపేందర్, రాజు, సురేష్, లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, లయన్స్ ప్రతినిధులు సతీష్, లక్ష్మీనారాయణ, రవి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

సమావేశంలో మాట్లాడుతున్న వెంకన్న

గార్ల, నవంబర్ 6: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని రాంపురంలో ఆయన మాట్లాడారు. రైతులకు రుణాలు మాఫీ చేసి, రైతుబంధు పథకాన్ని అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పారదర్శకత పాటించాలన్నారు. దార్ల నగేశ్, సింగు రమేశ్, వెంకటనర్సమ్మ, వీరస్వామి, సరిత, చిరంజీవి లలిత పాల్గొన్నారు.

ఎస్టీవోను సన్మానించిన ఉపాధ్యాయులు

ఎస్టీవోను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గూడూరు, నవంబర్ 6: జిల్లా గెజిటెడ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన మండల ట్రెజరీ అధికారి ఎండీ రఫీని ఇటీవల నియామకమైన ఉపాధ్యాయులు బుధవారం స్థానిక ట్రెజరీ కార్యాలయంలో సన్మానించారు. తమకు ఉద్యోగ గుర్తింపు కార్డులను త్వరగా ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతన ఉపాధ్యాయులు అశోక్, అర్జున్, రేణుక, కుమార్, నాగరాజు, మధు, రమేశ్, సుమలత, వెంకన్న పాల్గొన్నారు.

సమాజానికి ఆదర్శంగా నిలవాలి

విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

తొర్రూరు/ కేసముద్రం/ నర్సింహులపేట/ దంతాలపల్లి, నవంబర్ 6: యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఎస్సై రాంజీనాయక్, సమత డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రఘునాథ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని సమతా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువత సైబర్‌క్రైమ్, సోషల్ మీడియాతో జరిగే మోసాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు, యువత డ్రగ్స్, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే గంటలోగా 1930 కాల్ చేస్తే కాపాడవచ్చన్నారు. ఏఎస్సై ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సినాల్ వెంకన్న, ఎన్ఎస్ఎస్ పీవో రామకృష్ణ, పోలీసు సిబ్బంది హరిబ్రహ్మచారి, నరసమ్మ పాల్గొన్నారు. కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్‌లో బుధవారం ఎస్సై మురళీధర్ రాజు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ నవీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నర్సింహులపేట మండలం రామన్నగూడెంలో పోలీస్ కళాజాత నిర్వహించారు. ఎస్సై సురేశ్ యువత చెడు మార్గాల వైపు వెళ్లొద్దని సూచించారు. దంతాలపల్లి పోలీస్ స్టేషన్‌లో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సై రాజు మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే సమాచారాలు, ఆన్‌లైన్ లోన్లు వంటి వాటి జోలికి వెళ్లొద్దన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

WANTED HELPERS

jobs Apply Now!

★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు "హెల్పర్లు" కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు. No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

CHANGE OF NAME
I, CHINTAKINDI SRINIVAS LAXMAN S/o Laxman Gangaram Chintakindi R/o H.No.1-7-1326, Flat No.502, Road No.5, VSM Nilayam, Advocates Colony, Hanamkonda, Hanamkonda. Have changed my name from CHINTAKINDI SRINIVAS LAXMAN to CHINTAKINDI SRINIVAS and solemnly declare.

CHANGE OF NAME
★I, AFREEN KHANAM (Old Name) W/o. ABDUL HAMEED KHAN, R/o. H.No: 2-1-260, STREET: DUBBA WADA, Mandal: METPALLY-505325, District Jagtial, Telangana, Have changed my name as AFREEN NAAZ.
NTK-325733

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

తొర్రూరు మార్కెట్ కమిటీలో నెల్లికుదురుకు నాలుగు పోస్టులు

నెల్లికుదురు, నవంబర్ 6: మండలానికి చెందిన నలుగురు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియామకమైనట్లు డీసీసీ ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ బాలాజీనాయక్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. కాలేరు మల్లేశం, జాగిరి యాకసాయిలు, తూళ్ల నరేందర్, గుగులోత్ భాస్కర్ గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు అన్నదానం

కేసముద్రం, నవంబర్ 6: మండల కేంద్రానికి చెందిన ఓలం బుచ్చిలింగం, సువర్ణ దంపతులు తమ చిన్న కుమారుడు జనార్ధన్, కోడలు నీలిమ, మనమడు ఆకాశ్ జ్ఞాపకార్థం బుధవారం కేసముద్రం స్టేషన్ హైస్కూల్‌లో అన్నదానం చేశారు. వారు విమాన ప్రమాదంలో మృతిచెందారు. వారి వర్ధంతి సందర్భంగా ఏటా అన్నదానం నిర్వహిస్తున్నారు. వారి పెద్ద కుమారుడు ఓలం శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రాజు ఉన్నారు.

మొట్లతండాలో కంటి శిబిరం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 6 : మండలంలోని మొట్లతండా గ్రామ పంచాయతీలో మహిళలకు బుధవారం లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ సురేశ్ ఉచిత కంటి పరీక్షలు చేశారు. టెస్టుల రిపోర్ట్ ఆధారంగా కంటి ఆపరేషన్లు చేసి ఉచిత గ్లాసులు అందించనున్నట్లు ఆయన తెలిపారు. డాక్టర్లు రెడ్డినాయక్, అఖిల్, కంటి హాస్పిటల్ మేనేజర్ మాలునాయక్, మోహన్, సుమన్ పాల్గొన్నారు.

ఆలిండియా ఇంటర్ రోయింగ్ చాంపియన్ షిప్‌నకు ఎంపిక

కేసముద్రం, నవంబర్ 6: కేరళలో గురువారం నుంచి ఈ నెల 11 వరకు జరిగే ఆలిండియా ఇంటర్ రోయింగ్ చాంపియన్ షిప్ పోటీలకు మండలానికి చెందిన నల్లగొండ హేమంత్ ఎంపికైనట్లు జేఎన్‌టీయూ ఫిజికల్ డైరెక్టర్ అశోక్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల రాష్ట్ర స్థాయి పాల్గొని ఈ పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. హేమంత్‌ను పలువురు అభినందించారు.

విజయవంతం చేయాలి

మరిపెడ, నవంబర్ 6: మండలంలోని గుండెపుడిలో గురువారం ప్రారంభమయ్యే సీపీఎం మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అల్వాల వీరయ్య కోరారు. బుధవారం స్థానికంగా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 9వ మహాసభలను విజయవంతం చేయాలన్నారు. దుండి వీరన్న, రాజన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కేటీఆర్‌తో ఎమ్మెల్సీ రవీందర్‌రావు

కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 6 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బుధవారం హైదరాబాద్ తెలంగాణ భవనంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు మర్యాద పూర్వకంగా కలిశారు. మానుకోట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల వెంకన్న పాల్గొన్నారు.

కోరమీసాలు బహూకరిస్తున్న భక్తుడు లీలాకుమార్

కోర మీసాల బహూకరణ

మరిపెడ, నవంబర్ 6: మున్సిపల్ కేంద్రం శివారులోని భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి సంహిత హరిహరపుత్ర అయ్యప్పస్వామికి భక్తుడు వెండి కోరమీసాలు, కండ్లు, నామాలను బుధవారం బహూ